# వేదాంతశాస్త్రము ఒకటి – ఎనిమిదవ మాడ్యుల్ – క్రమబద్ధతలలో సిద్ధాంతాలు

## చర్చా ప్రశ్నలు

1. ఈ పాఠములో మీకు బాగా నచ్చిన, లేక మీరు ముఖ్యముగా నేర్చుకొనిన విషయము ఏమిటి? మీకు ఎలాంటి ప్రశ్నలు ఉండినవి?

2. ఒక స్నేహితుడు మీతో ఇలా అన్నాడు అనుకోండి, "విశ్వాస ప్రమాణములు మరియు కేటకిజంలకు ఎలాంటి అధికారము లేదు, ఎందుకంటే లేఖనములో అవి కనిపించవు." ఈ తరగతి పూర్తైన తరువాత, మీ స్నేహితునికి మీరు ఎలా స్పందిస్తారు?

3. దేవుని సర్వోత్కృష్టత మరియు అంతర్ వ్యాప్తిని ఉద్ఘాటించుట ఎందుకు ప్రాముఖ్యమైయున్నది? వేదాంతశాస్త్ర సిద్ధాంతములను అర్థం చేసుకొనుటకు ప్రయత్నించునప్పుడు మన పరిమిత తత్వమును గుర్తుంచుకొనుట ఎందుకు ప్రాముఖ్యమైయున్నది?

4. సిద్ధాంతములు నిశ్చయమైనవి కావుగాని అసంభావితములు మాత్రమే అను వాస్తవమునకు క్రైస్తవులు ఎలా స్పందించాలి? మన సిద్ధాంత స్థానములలో కొన్నిటితో సమ్మతించని ఇతరులతో వ్యవహరించునప్పుడు దీనిని మనం ఎలా ఉపయోగించాలి?

5. మీ సమాజము సిద్ధాంతము మీద ప్రధానముగా దృష్టిపెడుతుందా లేక వ్యక్తిగత మత అనుభవము మీదా, లేక సామాజిక ఆరాధన మీద దృష్టిపెడుతుందా? క్రీస్తు శరీరములో విభిన్నమైన ఉద్ఘాటనలను మీరు ఎలా సమతుల్యం చేస్తారు మరియు మెచ్చుకుంటారు?

6. సిద్ధాంత అభిప్రాయములను అభివృద్ధి చేయుటకు కొన్నిసార్లు బైబిల్ ఎలా దురుపయోగానికి గురవుతుందని మీరు భావిస్తున్నారు?

7. మీ పరిచర్యలో లేక బోధనలో, నిజమైన బోధనలు లేక సిద్ధాంతములను స్థిరపరచు విధంగా అనుకూలమైన లక్ష్యములతో ఆశ్రయిస్తారా (క్రీస్తు అనుచరులు ఇలా

చేయాలి) లేక అబద్ధ సిద్ధాంతములను వ్యతిరేకించు ప్రతికూల లక్ష్యములతో ఉపయోగిస్తారా (క్రైస్తవులు దీనిని నివారించాలి)? ఇక్కడ మంచి సమతుల్యతను మీరు ఎలా కలిగియుండగలరు?

8. వారు నమ్ముతున్నామని చెప్పునవి బైబిలుకు విరోధముగా ఉన్నవని చెప్పు సంఘములోని ఒక స్నేహితుడు లేక వ్యక్తితో మీరు ఎలా వ్యవహరిస్తారు?

9. ఈ పాఠం చెబుతున్నట్లు, ప్రేరక ఖాళీ అనగా సిద్ధాంత నిర్ధారణలు ప్రతి వివరణలో నిశ్చయములు కావు, ఎందుకంటే అవి ప్రేరకము మీద ఆధారపడియున్నవి. మన సిద్ధాంత స్థానములలో కొన్నిటితో సమ్మతించని ఇతరులతో వ్యవహరించునప్పుడు దీనిని మనం ఎలా ఉపయోగించాలి?

10. తర్కమును తిరస్కరించి, మీరు పన్ను చెల్లించకూడదు అని రిచర్డ్ ప్రాట్ కు చెప్పిన వ్యక్తి వలె, ఒకటి రెండు బైబిల్ వచనముల మీద మాత్రమే ఆధారపడు ఒక వ్యక్తికి మీరు ఎలా స్పందిస్తారు?

**సమీక్ష వాక్యము:** సంఘము యొక్క కొన్ని విభాగాలు సాంప్రదాయిక సామూహిక ఆరాధనపై దృష్టిపెడతాయి. పంచాగములను అనుసరించు సంఘముల విషయములో ఇది ప్రత్యేకముగా వాస్తవము. ఇతర విభాగాలు నాటకీయమైన వ్యక్తిగత ధార్మిక అనుభవమును చూచి ఒకరితోనొకరు పోలికలను చూచుకోవాలనుకుంటాయి. నశించుచున్నవారిని మార్చడానికి లేదా ఆత్మ యొక్క అసాధారణమైన వరములపై ఇవి తరచు దృష్టిస్తాయి. ఇంకను ఇతర విభాగాలు సమాజమును కనుగొనుటకు సిద్ధాంతము వైపు చూస్తాయి. వారు తీసికొనే వేదాంతపరమైన నిర్ణయాల ఆధారంగా తమ ఐక్యతను వారు ప్రధానంగా చూస్తారు. ప్రతిదానికి బలములు ఉన్నాయిగాని, బలహీనతలు కూడా ఉన్నాయి.

**సందర్భ పరిశీలన:** ది ఫస్ట్ ఆర్థోడాక్స్ చర్చ్ క్రొత్తగా వచ్చువారిని ఆసక్తితో ఆహ్వానించదు. అది "ప్రేమలేని" సంఘమని చెప్పి, వారు అస్సలు ఆత్మీయులు కానేకారని చాలామంది సందర్శకులు నిర్ధారించారు. వారి సిద్ధాంత నమ్మకములను స్పష్టము చేయుటకు మరియు బోధించుటకు నాయకత్వం చాలా సమయమును వెచ్చించి ప్రయాసపడింది, మరియు వారి నమ్మకములకు బైబిల్ మద్దతును ఎలా ఇవ్వాలో చాలామంది సభ్యులకు తెలుసు. వారు తమ సిద్ధాంతమును తీవ్రంగా పరిగణించేవారు మరియు దానిని ఎవరైనా మీరితే వారు వెంటనే పసిగట్టేవారు. సంఘము పెద్దగా ఎదగలేదు, అయితే దానిలో బైబిలానుసారమైన వేదాంతశాస్త్రం మాత్రం ఉంది.

**సమీక్ష ప్రశ్నలు:**

1. మీరు ది ఫస్ట్ ఆర్థోడాక్స్ సంఘమును ఎలా విశ్లేషిస్తారు? దీనిని మీ అధ్యయన సమాజములో చర్చించండి.

2. ఈ మూడింటిలో ఏ లక్షణము మీ సంఘము లేక డినామినేషన్ లో ఎక్కువ కనిపిస్తుంది? దీనిని మీ అధ్యయన సమాజములో చర్చించండి.

3. క్రీస్తులోగాక, బలములో సంఘము దాని గుర్తింపును మరియు యోగ్యతను కనుగొనుట ఎలా కనిపిస్తుంది?

    - ఉన్నతమైన సాహిత్యపరమైన సామూహిక ఆరాధన?
    - సంఘము యొక్క ఇవాంజెలికల్ మరియు నాటకీయ అనుభవము?
    - సిద్ధాంతిక సంఘము?

4. మీ వరములు లేక బలములో సంఘముగా మీ యోగ్యతను పొందుకొనుట ఏ విధంగా విగ్రహారాధన అయ్యున్నది? దీనిని మీ అధ్యయన సమాజములో చర్చించండి.

5. క్రీస్తు కంటే ఎక్కువగా దాని వరములలో ఒక సంఘము దాని యోగ్యతను కనుగొంటే, మంచి సంఘముగా మారు మార్గము ఇతర రెండు ధోరణులను జోడించుట కాదు. మీరు దేనియందు మంచివారు అని దాని మీద ఆధారపడుటను నివారించుట ఎందుకు ఉత్తమమైన మార్గమని మీరు భావిస్తున్నారు? దీనిని మీ అధ్యయన సమాజములో చర్చించండి.

**క్రియా అభ్యాసములు**

1. ఈ క్రిందిది కష్టము కావచ్చు, బహుశా అసాధ్యము కూడా కావచ్చు. విభిన్నమైన సాంప్రదాయములకు చెందిన సంఘముల కాపరులతో మీరు ఎలాంటి సంబంధము కలిగియున్నారు అని దాని మీద ఆధారపడియుంటుంది. ఇతర క్రైస్తవ సాంప్రదాయములకు చెందినవారు మీ అధ్యయన సమాజములో ఉంటే,

సులభమవుతుంది. మీకు సాధ్యమైతే, (1) మీ కంటే భిన్నమైన ధోరణులు కలిగియున్న ఇతర క్రైస్తవ సంఘ నాయకులతో మీ నాయకులు కలుసుకొనునట్లు చేయండి. మీ పట్టణములో లేక ప్రాంతములో రాజ్యము యొక్క రాకడ కొరకు కలిసి ప్రార్థన చేయండి. (2) ఒకరి సంఘ కూడికలకు ఒకరు హాజరగుటకు సమ్మతించండి. (3) మీ మధ్య ఉన్న భిన్నత్వములను నిజాయితీగా చర్చించుటకు వారితో కలవండి: అనుకూల మరియు బహుశా ప్రతికూల విషయాలు కూడా. వారి విశ్లేషణకు మీరు అసమ్మతి తెలుపవచ్చు, కానీ వారి దృష్టికోణమును వినుట ఆసక్తికరంగా ఉంటుంది. మీరు 1 మరియు 2 మాత్రమే చేయగలిగినా, ఆ ప్రయాస వ్యర్థం కాదు. మరొక సంఘ సాంప్రదాయ దృష్టికోణము నుండి మిమ్మును మీరు చూసుకొని, నేర్చుకునే అవకాశాన్ని ఉపయోగించుకోండి.